# ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారి ఉత్తర్వులు

ప్రస్తుతము : చల్లా సీతామహాలక్ష్మి, B.Sc.,

డి.డిస్. నెం. **09/2016** తేది : -06-2016

విషయము : భవన నిర్మాణము - ఆత్మకూరు గ్రామ పంచాయతీ - మంగళగిరి మండలము డి.నెం. **150, 155** నందు డోర్ నెం. 5-..-5-140/A. లోని ఆత్మకూరు గల స్థలములో సిస్టర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు, నిర్మలా హైస్కూల్, ఆత్మకూరు అను వారికి ఆర్.సి.సి. కప్పు గల నేల మరియు మూడు అంతస్తులు నివాసగృహ నిర్మాణమునకు భవన నిర్మాణ ప్లాను మంజూరు ఉత్తర్వులు జారీచేయడమైనది.

సూచిక :
1. శ్రీ/శ్రీమతి సిస్టర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు, నిర్మలా హైస్కూల్, ఆత్మకూరువారి దరఖాస్తు తేది:30-05-2016
2. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టం, 1975, సెక్షను (13) ప్రకారము.
3. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.వో.యం.యస్. నెం. 201, తేది : 01-10-2014 మరియు వైస్‌ఛైర్మన్ వి.జి.టి.యం. ఉడా వారి లేఖ ఆర్.సి.నెం. సి8/2463/2012, తేది : 08-10-2014.
4. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.వో.యం.యస్. నెం. 168, తేది : 07-04-2012.
5. జె.ఎ.బి.సి. వారి రిమార్కులు, తేది : 02-06-2016

xxxxxx

ఉత్తర్వులు :

పైన 1వ సూచికలోని దరఖాస్తు మేరకు సూచిక 2, 3, 4లలో అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ, విజయవాడ వారి ఉత్తర్వులలో నాకు సంక్రమించిన అధికారములను పురస్కరించుకొని శ్రీ/శ్రీమతి సిస్టర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు, నిర్మలా హైస్కూల్, ఆత్మకూరు అను వారికి ఈ దిగువనుదహరించబడిన షరతులకు లోబడి నేల మరియు మూడు అంతస్తులు నివాస భవన నిర్మాణమునకు అనుమతించడమైనది.

GRAM PANCHAYAT ATMAKURU

C.S. Lakshmi
03/06/2016
PANCHAYAT SECRETARY
GRAM PANCHAYAT
ఆత్మకూరు గ్రామ పంచాయతీ,
మంగళగిరి మండలం.

జతపరచబడినవి :
ఆమోదించిన ప్లాను కాపీ :

శ్రీ/శ్రీమతి : సిస్టర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు, నిర్మలా హైస్కూల్, ఆత్మకూరు
నకలు : సి.ఆర్.డి.ఎ, విజయవాడ వారికి సమాచారం నిమిత్తం ఆమోదించిన ప్లానులతో జతపరచడమైనది.

షరతులు :

1. ఈ ఉత్తర్వులు యిచ్చిన తేదీ నుండి 36 (ముప్పది ఆరు) మాసములు మాత్రమే చెల్లును. కట్టడము నిర్మాణము పూర్తికాని యెడల గడువు తేదీకి 30 దినములుగా ముందుగా అనుమతి పొడిగింపునకు ఫీజు చెల్లించి దరఖాస్తు చేయవలెను. అనుమతి గడువు కూడా ఈ కార్యాలయము నుండి పొందవలెను.
2. తనిఖీ అధికారి కోరినప్పుడు రుజువు చేసుకొనుటకుగాను దరఖాస్తుదారుడు అనుమతి పొందిన ప్లానులకు అనుమతి ఉత్తర్వులను స్థలములో ఉంచవలెను. అట్లు చేయనిచో ఆ కట్టడము అనుమతి పొందని కట్టడముగా భావించి తగు చర్య తీసుకొనబడును.
3. ఈ అనుమతికి, దరఖాస్తుదారుని పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టము 1975 నుండి మినహాయింపునకు ఏ విధమైన సంబంధము లేదు.
4. దరఖాస్తుదారుడు ఈ అనుమతికి లేక మరి ఏ విధమైన అనుమతించిన షరతుకు భిన్నముగా ఎట్టి నిర్మాణము చేయరాదు.
5. కాంపౌండు గోడ ఎత్తు రోడ్డు లెవల్‌కు 2.5 మీటర్లు మించియుండరాదు. గేటు తలుపులు బయటకు అనగా రోడ్డు వైపుకు తెరువబడరాదు. గుమ్మం వద్ద, గేటు వద్ద పై కప్పు పబ్లిక్ స్థలం లేక వీధిలోనికి చొచ్చుకొని రాకూడదు. మరియు సదరు రూఫ్ నుండి వర్షపు నీటిని స్థలములోనికి గాని రోడ్డు సరిపడిన స్థలము వదిలి గోడ అవసరమైనంత పంపు చేసి కట్టుకొనవలెను.
6. రోడ్డు మార్జినుకు గాని, పబ్లిక్ స్థలముగాని ఏ సందర్భములోను ఆక్రమణ చేయరాదు. బిల్డింగులోనికి గాని, స్థలములోనికి గాని కట్టుకొనుమెట్లు దరఖాస్తుదారుని స్వంత స్థలములో మాత్రమే కట్టుకొనవలెను.
7. పాయిఖానా దొడ్డి సెప్టిక్ ట్యాంకు టైపులో ఆమోదించబడిన ప్లాను ప్రకారము కట్టుకొనవలెను.
8. నూతికి 1 మీటరు ఎత్తున తక్కువ కాకుండా, పేరాపెట్ గోడ మరియు చుట్టూ ప్లాట్‌ఫారం కట్టవలెను.
9. మురికి నీరు పోవుటకు కాంపౌండులో నీరు నిల్వకుండా చేయుటకు అవసరమగు డ్రైనులు, ఇనుకుడు తొండీ మొదలగునవి ఏర్పాటు చేసుకొనవలెను.
10. పొగ గొట్టము లేక రంధ్రము వంట ఇంటికప్పుపైకి ఏర్పాటు చేయవలెను.
11. యం.పి.హెచ్. ఆక్టు నందలి సెక్షన్ 33, 39ల ప్రకారము జిల్లా హెల్త్ ఆఫీసరు వారి నుంచి సెక్షన్ 26 ప్రకారము కార్యదర్శి వారి వద్ద నుండి శానిటరీ సర్టిఫికెట్ పొందనిదే బిల్డింగ్ వాడకమునకు ఉపయోగించరాదు.
12. బిల్డింగ్ పని పూర్తి అయినట్లు లేక బిల్డింగ్ ఉపయోగములోనికి తీసుకున్నట్లు ఏది ముందు అయినప్పటికీ వెంటనే పంచాయతీ కార్యదర్శి వారికి వ్రాతపూర్వకముగా తెలియపరచవలెను.
13. ఆమోదించబడిన ప్లానుకు ఏ విధమైన మార్పులు తలపెట్టినను, సదరు మార్పులు చేయకముందే గాని సవరించబడిన ప్లాన్లు దరఖాస్తుతో దాఖలు చేసుకొనవలెను. అట్లు ఆమోదము పొందువరకు ఏ విధమైన మార్పులు చేయరాదు.
14. సదరు భవన నిర్మాణము యొక్క ప్లాను లేక ఫీజు చెల్లింపులలో ఉడా వారు ఏదైనా అభ్యంతరము తెలిపినచో దరఖాస్తుదారు దానికి బాధ్యత వహించి ఉడా వారు సూచించిన పరిష్కారము పొందుటకు బాధ్యులగులాగున.
15. ప్రభుత్వపు స్థలములో నిర్మాణము జరిపించిన యెడల సదరు నిర్మాణములను తొలగించుటకు పంచాయతీ వారికి అధికారము గలదు.
16. ఇంటి ప్రాంగణములో కనీసం పూలమొక్కలను గానీ, పచ్చని చెట్లను గానీ నాటించే ఏర్పాటు విధిగా చేసుకొనవలెను.
17. ఆమోదించిన ప్లాను భవన నిర్మాణము చేయునప్పుడు విధిగా ఇంకుడు గుంట తీయవలెను.
18. గేట్లు ముందు డ్రైనేజీ మీదకు ర్యాంపులు నిర్మాణము రాకుండా నిర్వహించవలెను.
19. మీ భవనం మొత్తం ఎత్తు 10 మీ॥ కంటే ఎట్టి పరిస్థితులలోను మించరాదు.
20. ఉడా జి.వో.యం.యస్. నెం. 168, తేది : 07-04-2012 నందు గల భవన నిర్మాణ నిబంధనలకు లోబడి ఉండవలెను. ఎట్టి పరిస్థితులలోను నిబంధనలను అతిక్రమించినను చట్టపరమైన చర్యలకు భవన యజమాని పూర్తి బాధ్యత వహించవలెను.
21. ఈ కార్యాలయమునకు మీరు సమర్పించబడిన రిజిష్టరు దరఖాస్తు నెం.............. దాఖలా స్థలమునకు ఈ ప్లాను అనుమతించబడినది. అంతేకాని, టైటిల్‌పై వివాదములకు ఈ ఉత్తర్వులు జవాబుదారి కాదు.

GRAM PANCHAYAT ATMAKURU

03/06/2016

PANCHAYAT SECRETARY
GRAM PANCHAYAT
ఆత్మకూరు గ్రామపంచాయతీ
మంగళగిరి మండలం.

Head Mistress 03/7/21
NIRMALA HIGH SCHOOL
Atmakur (V), Mangalagiri Mandal.
Guntur Dist. PIN-522 503.